విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 28,అక్టోబర్ 2023

ఇజ్రాయిల్ దాడులకు నిరసన
సీపీఐ కొవ్వొత్తులతో ప్రదర్శన

విశాలాంధ్ర - నంద్యాల: పాలస్తినాపై ఇజ్రాయిల్ దాడులను నిరసిస్తూ సీపీఐ రాష్ట్రసమితి ఆధ్వ ర్యంలో విజయవాడ సీపీఐ కార్యాలయం నుండి కొవ్వొత్తులతో ప్రదర్శ న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, సీపీఐ రాష్ట్ర సమితి స భ్యులు ఎస్.సుంకయ్య, కర్నూలు, అనంతపురం, అన్నమయ్య, కడప జిల్లా రాష్ట్ర సమితి సభ్యులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు పరిరక్షణ.. కడప ఉక్కు సాధనకు ఉద్యమిస్తాం

8న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి
వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు

విశాలాంధ్ర-ఆత్మకూర్ రూరల్ : స్థానిక డాక్టర్ ధనుంజయ మీటింగ్ హాల్ నందు శుక్రవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఏఐఎస్ఎఫ్,ఎస్ ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎ, ఆధ్వర్యంలో బందు విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కే దినేష్‌కుమార్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జునైద్‌భాష, ఐసా జిల్లా కార్యదర్శి నాగార్జున, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు జితేంద్రలు కోరారు.ఈసందర్భంగా మాట్లాడుతూ కడప, విశాఖఉక్కు ఫ్యాక్టరీ సాధనకై పలు పోరాటాల్లో 32 మంది విద్యార్థి యువజన ప్రాణత్యాగాలతో ఏర్పాటు చేసుకున్నటువంటి విశాఖఉక్కును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలను కోవడం దుర్మార్గమన్నారు. దీనికి వ్యతిరేకంగా రాజకీయ పార్టీలు, ప్రజ సంఘాలు, కార్మికులు అనేక ఉద్యమాలు చేస్తున్న కళ్ళకు కనిపించడం లేదన్నారు. నవంబర్ 8 నాటికి కార్మి కులు చేస్తున్న నిరాహార దీక్షలు 1000 రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ప్రత్యక్షంగా ఆందోళనలో పాల్గొనడంతో పాటు ఆరోజు విద్యాసంస్థల బంద్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాదిమందికి ఉపయోగపడుతున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పార్లమెంట్ నిర్మాణానికి కూడా ఉక్కును అందించినటువంటి విశాఖఉక్కు ఫ్యాక్టరీ ఎలా ప్రైవేటీకరణ చేస్తారని ప్రశ్నించారు. విభజన హామీలు సాధించేవరకు వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమాలు అనేక పోరాటాలు నిర్వహిస్తామని ఐక్య విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో ఆత్మకూర్ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ఐసా మండల నాయకులు, పీడీఎస్‌యూ నాయకులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున తరలివచ్చి సంఘీబావం తెలిపారు.

కంప్యూటర్ సైన్స్ ప్రయోగశాల ప్రారంభించిన గంగుల

విశాలాంధ్ర - శిరివెళ్ళ : ఎర్రగుంట్లలోని గంగుల తిమ్మారెడ్డి డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం కంప్యూటర్, స్కిల్ హబ్ , వారి కుటుంబ నిధులతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను రాష్ట్ర నీటిపారుదల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి,ఆయన కుమార్తె అవంతిరెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు.ఈసందర్భంగా గంగుల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎర్రగుంట్ల, ఆళ్లగడ్డలో డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసి స్థానికంగా ఉచితవిద్య అందిస్తున్నామని పేర్కొన్నారు.గంగుల ప్రభాకర్ రెడ్డి కుమార్తె అవంతికరెడ్డి రూ.15 లక్షలు వెచ్చించి ఓ కంప్యూటర్‌ల్యాబ్, సైన్స్ ప్రయోగశాలల పరికరాలు కళాశాలకు అందించారు. ఈ సందర్భంగా అవంతిరెడ్డి మాట్లాడుతూ తమ తాతకు విద్య పట్ల మక్కువ ఎక్కువని ఆయన జ్ఞాపకార్థం 2008, యర్రగుంట్ల 2022 ఆళ్లగడ్డలో డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాయక్ మహ్మద్ వసిం, సర్పంచులు, సుభాన్ అలీ, మల్లేశ్వరి ప్రసాద్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ఆధ్యాపక కేతర సిబ్బంది, జూనియర్ కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెన్సింగ్‌లో రాష్ట్రస్థాయికి దీపక్

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని వీరారెడ్డిపల్లె జడ్పీఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న దీపక్ అనే విద్యార్థిపెన్సింగ్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు హెచ్.ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. అతి చిన్న వయసులోనే పెన్సింగ్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచడంతో జిల్లా సెలక్షన్ కమిటీ రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. సర్పంచ్ రాధిక శివారెడ్డి, స్కూల్ స్టాప్, గ్రామ ప్రజలు, దీపక్ తల్లిదండ్రులు.పాల్గొని అభినందించారు. విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తి ఉండాలని ప్రాముఖ్యత గురించి వివరించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

విశాలాంధ్ర-బనగానపల్లె: ఇల్లూరు కొత్త పేటలో నివసిస్తున్న చిన్న మద్దిలేటి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మరణించారు. వైస్సార్ భీమా పథకంలో భాగంగా వారి కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను సర్పంచ్ వెంకట రమణ, సంక్షేమ సహాయకుడు వరప్రసాద్‌లు అందించారు. బాధిత మహిళ తమ కుటుంబాన్ని ఆదుకుంటున్న ముఖ్యమంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణంలోని ది గుడ్ డే పబ్లిక్ స్కూల్‌లో చదువుతున్న తరుణ్, జయకార్తిక్, చైత్రి కరావ్, అక్షయ్ అండర్ -17, అండర్ -14 షటిల్ బాట్మింటన్ లో డిస్ట్రిక్ట్ లెవెల్లో ప్రతిభ కనబరిచి స్టేట్ లెవెల్ కాంపిటీషన్ లో వచ్చే నెల 9 నుంచి 14 వ తారీఖు వరకు వైజాగ్ లో జరిగే పోటీల్లో పాల్గొనే అవకాశం పొందిన విద్యార్థులను గుడ్ డే స్కూల్ కరస్పాండెంట్ రసూల్ ఆజాద్, వైసిపి నాయకులు దేవనగర్ భాష, కోచ్ నాగార్జునరెడ్డి, విద్యార్థుల తల్లదండ్రులు అభినందించారు.

మరోమారు వాయిదా పడ్డ వేలం పాట

విశాలాంధ్ర -బనగానపల్లె: మండల పరిధిలోని యాగంటి దేవస్థానంలో తలనీలాలు పొగుచేసుకొనుటకు జరిగిన వేలం సరైన పాట రాకపోవడంతో నవంబర్ 4కు వాయిదా వేసినట్లు ఆలయ కార్యనిర్వాణాధికారి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు.అలాగే కొబ్బరి చిప్పలు పొగుచేసుకొనుటకు జరిగిన బహిరంగ వేలంలో సగభాగం పాతపాడుకు చెందిన కె.చిన్నసుబ్బరాయుడు రూ.2.30 లక్షలకు హక్కులు దక్కించుకున్నట్లు తెలిపారు.నవంబర్ 13 నుండి 2024 నవంబర్ 12 వరకు వారికి హక్కు ఉంటుందని తెలిపారు. పర్యవేక్షణాధికారి హరిచంద్రారెడ్డి, చైర్మన్ బుచ్చి రెడ్డి, అర్చకులు మహేష్ శర్మ, సత్యమయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతోనే మెరుగైన వైద్యం



విశాలాంధ్ర - నంద్యాల: ఆరోగ్య సురక్షలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం లభిస్తుందని ఎమ్మెల్సీ ఇషాక్‌బాష పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణం ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును మునిసిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, 3వ వార్డు కౌన్సిలర్ సమద్, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్సీ పాల్గొన్నారు. వైద్యశిబిరంలో హెల్ప్ డెస్క్, స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్‌షీట్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందులు పంపిణీ కౌంటర్లను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించి, ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలన్నదే సురక్ష ముఖ్యోద్దేశ్యమన్నారు.

స్కాలర్షిప్‌కు వివరాలు నమోదు చేయాలి

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ 2023 పరీక్షలో ప్రతిభ కనబరిచి ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులు తమ వివరాలను నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్లో నమోదు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రంగారెడ్డి తెలిపారు. మెరిట్ కార్డుపై ముద్రించిన విధంగానే ఆధార్, బ్యాంక్ పాస్ బుక్ లో ఉండేలా నవంబరు 30వ తేదీ లోగా నమోదు చేసుకోవాలన్నారు. నవంబర్ 2019, నవంబర్ 2021, మార్చి 2022 లో ఎంపికైన ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు ఈ ఏడాది కూడా తప్పకుండా రెన్యువల్ చేసుకోవాలని డీఈఓ కోరారు.

విద్యార్థి అదృశ్యం

విశాలాంధ్ర- రుద్రవరం: మండలంలోని శ్రీ రంగాపురం గ్రామానికి చెందిన శివ కార్తీక్‌రెడ్డి అనే విద్యార్థి అదృశ్యమైనట్లు గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. శ్రీరంగాపురంకు చెందిన శివలక్ష్మి కుమారుడు శివకార్తీక్‌రెడ్డి ఎల్లావత్తుల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడన్నారు. గురువారం ఉదయం పాఠశాలకు వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో రుద్రవరం పోలీస్ స్టేషన్‌లో విద్యార్థి తల్లి ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఘనంగా మద్దూరమ్మ విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - చాగలమర్రి: మండలంలోని మద్దూరులో వెలసిన గ్రామ దేవత మద్దూరమ్మ నూతన విగ్రహ ప్రతిష్ఠ గ్రామస్తులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా మద్దూరమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ,నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ భూమా కిషోర్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేదపండితులు వెంకటసుబ్బయ్యశర్మ, పుల్లయ్య స్వామి, రామతేజ స్వామి. శ్రీనివాసులుస్వామి, మురళీ స్వాముల వేద మంత్రోచ్ఛారణతో వీరికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర -కొలిమిగుండ్ల: మండలంలోని కోటపాడు గ్రామం చెందిన ఎం నాగరాజు (33) శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ రమేష్ రెడ్డి తెలిపారు.కుటుంబ కలహాల వలన క్షణిక ఆవేశంలో జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య కుమారుడు,కూతురు కలరని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

స్పందన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించండి-జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన విజ్ఞప్తులపై తక్షణమే స్పందించి నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం దొర్నిపాడు మండల కేంద్రంలోని సచివాలయ ఆవరణలో మండల స్థాయి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు ఎమ్మెల్యే బ్రిజేంద్రనాథ్‌రెడ్డి, జేసీ రాహుల్ కుమార్‌రెడ్డి, డీఆర్వో పుల్లయ్య, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ దరఖాస్తుదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన విజ్ఞప్తులపై ప్రత్యేకదృష్టి సారించి గడువులోగా పరిష్కరించాలన్నారు. ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండా క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న సురక్షలో వచ్చిన 33 పేషంట్లను రిఫెరల్ హాస్పటల్లోకి తరలించి ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్‌లోని గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేను వెంటనే పూర్తి చేయాలని డీఈఓను ఆదేశించారు. రీఓపెన్ అయిన కేసులు తక్షణమే పరిష్కరించాలన్నారు. నిత్యం సచివాలయాల్లో 3 నుండి 5 గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకొని సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకోవాలన్నారు. స్పందనలు సూచించిన మూడు రిజిస్టర్లను తప్పక నిర్వహించాలని కలెక్టర్‌సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మండలస్థాయిలో వచ్చిన ప్రజా ఫిర్యాదులపై సంబంధిత అధికారులు పూర్తిస్థాయి దృష్టి సారించి నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా దొర్నిపాడు పారిశుద్ధ్య కార్మికులు తమకు 8 నెలలుగా జీతాలు రావటం లేదని కుటుంబ పోషణ భారంగా ఉందని, మా సమస్యను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్‌కు దరఖాస్తును సమర్పించుకున్నారు.

నేడు పాక్షిక చంద్రగ్రహణం- ఆలయాల మూసివేత

విశాలాంధ్ర- శ్రీశైలం: పాక్షిక చంద్రగ్రహణం కారణంగా శనివారం సాయంత్రం 5 నుండి ఆదివారం ఉదయం 5 గంటల వరకు శ్రీశైలం ఆలయం మూసివేస్తున్నట్లు కార్యనిర్వ హణాధికారిడి.పెద్దిరాజు తెలిపారు. 28న 3.30 వరకు మాత్రమే భక్తులను దర్శనానికి అనుమతించడం జరుగుతుందన్నారు.మధ్యాహ్నం వరకు మాత్రమే శీఘ్ర దర్శనం టికెట్లు, అభిషేకాలు 12:30 గంటల వరకు మాత్రమే నిర్వహించబడతాయి. 29న ఉదయం 7 గంటల నుండి సంప్రోక్షణ అనంతరంభక్తులను దర్శనానికి అనుమతించడం, ప్రసాదన్న వితరణ కూడా మధ్యాహ్నం వరకే ఉంటుందని కార్యనిర్వహణ అధికారి తెలిపారు.

బనగానపల్లె: మండల పరిధిలోని వివిధ ఆలయాలను మూసివేస్తున్నట్లు ఆయా ఆలయ కార్యనిర్వాహకాధి కారులు తెలిపారు. యాగంటి శ్రీ ఉమా మహేశ్వరస్వామి దేవస్థానం శనివారం సాయంత్రం 4 నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు మూసివేయడం జరుగుతుందని ఈవో చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. నందవరం చౌడేశ్వరిదేవి దేవస్థానం శనివారం సాయంత్రం 4 నుండి ఆదివారం ఉదయం 7 గంటల వరకు ఆలయం మూసివేస్తున్నట్లు ఆలయ ఈవో రామానుజన్ తెలిపారు.

ఆరోగ్య సురక్షతోనే ప్రజలందరికీ కార్పొరేట్ వైద్యం

విశాలాంధ్ర -జూపాడుబంగ్లా: ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామాల్లో అమలు చేశారని సర్పంచ్ బాలమద్దిలేటి, ఎంపీటీసీ నాగమణిలు పేర్కొన్నారు.శుక్రవారం తూడిచెర్ల ప్రభుత్వ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ సువర్ణమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ పభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందని, అందులో భాగంగానే సురక్ష వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారని తెలిపారు.ఎంపీడీవో నూర్జహాన్, ఈవోఆర్డీ చక్రవర్తి, ఏపీవో గౌరీబాయ్, వ్యవసాయ ఏవో కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

29న అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండల కేంద్రమైన చాగలమర్రిలో ఈ నెల 29న రాష్ట్ర జలమండలి సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే బీజేంద్రరెడ్డిలు రూ. 34 కోట్లతో వివిధ ప్రభుత్వ పథకాల కింద పూర్తి చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించడం జరుగుతుందని జిల్లా జేసీఎస్ కో-ఆర్డినేటర్, వైసీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్, పార్టీ మండల కన్వీనర్ కుమార్‌రెడ్డిలు తెలిపారు. శుక్రవారం వారు పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సీసీరోడ్లు, కాలువలు, ఉన్నత పాఠశాల ప్రహరీగోడ, పూర్తి అయిన తరగతి గదులు ప్రారంభిస్తారన్నారు. పార్టీ శ్రేణులు, ప్రజలు తరలిరావాలని వారు పిలుపు నిచ్చారు.

వైసీపీని కాలగర్భంలో కలిపేందుకు ప్రజలు సిద్ధం కావాలి- గౌరు

విశాలాంధ్ర- నందికొట్కూరు : రాష్ట్రంలో ఉన్నటువంటి వైసీపీని కాలగర్భంలో కలిపేందుకు ప్రజలు సిద్ధం కావాలని తెలుగుదేశం పార్టీ నందికొట్కూరు ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అల్లూరులో మాండ్ర స్వగృహం నందు నియోజకవర్గ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆపార్టీ నంద్యాలపార్లమెంటు ఇన్‌చార్జ్ మండ్ర శివానందరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గౌరు వెంకటరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు మురళి హాజరయ్యారు. ముందుగా నియోజకవర్గ బూతు, యూనిటీ ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్ కో-ఆర్డినేటర్లు, మండల కన్వీనర్లు మినీ మానిఫెస్ట్ గురించి వివరిస్తూ ఓటర్ వెరిఫికేషన్, భవిష్యత్తుకు గ్యారంటీ, వీటిపై సెల్‌ఫోన్లో మ్యాపింగ్ చేసే విధానంపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లు కావస్తున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పూర్తిగా విఫలం కావడం జరిగిందన్నారు.ఎక్కడ చూసినా గత టీడీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులే దర్శన మిస్తున్నాయన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు విసుగు చెంది టీడీపీ వైపు చూస్తున్నారన్నారు. గ్రామ స్థాయిలో టీడీపీ వైపు వచ్చే వారందరినీ సాధారంగా ఆహ్వానించి కలసికట్టుగా అందరం కష్టపడి పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కృషిచేయాలని పిలుపు నిచ్చారు.నాయకులు రమణారెడ్డి, రమేష్‌రెడ్డి, జయసూర్య, మహేశ్వర్‌రెడ్డి, ముత్తు, రాజన్న, భాస్కర్ రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, జాకీర్, షకీల్ అహ్మద్, జమీల్, రసూల్, తదితరులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర -చాగలమర్రి : ప్రతి రైతు తాము సాగు చేసిన పంటలకు ఈ పంట నమోదు తప్పనిసరి గా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీపేర్కొన్నారు.శుక్రవారం మండలంలోని పెద్దవంగలిలో సర్పంచ్ బంగారు షరీఫ్ ఆధ్వర్యంలో ఖరీఫ్ 2023 సం. పంట కాలానికి సంబంధించిన ఈ పంట నమోదుపై గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో ఏఓమాట్లాడుతూ ఈపంట నమోదు చేసుకున్న ప్రతిరైతు తమ వివరాలను సరిచూసుకుని ఏవైన తప్పులుంటే సంబంధిత రైతు భరోసా కేంద్రంలో తెలపాలని కోరారు. రైతులు తమపంట నమోదు వివరాల్లో తప్పులు ఉన్నచో ఈ నెల 26 నుండి 28 తేది వరకు సంబంధిత రైతు భరోసా కేంద్రంలో అర్జీ ఇచ్చి సరిచేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. కనుక ప్రతి రైతు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఉన్న కారణంచేత రైతులు పంటలను బెట్ట పరిస్థితుల నుండి కాపాడుకోవడానికి సాళ్ల మధ్య గుంటకతో దున్నడం వలన పొర ఏర్పడి భూమిలో ఉన్న కొద్దిపాటి తేమ ఆవిరి కాకుండా నిలువరించవచ్చున్నారు. నీటిలో కరిగే ఎరువును 10గ్రా./లీ పిచికారి చేసుకున్నట్లయితే కొంత వరకు తాత్కాలికంగా ఉపశమనం కలుగుతుందన్నారు.

క్రిమిసంహారక మందు సేవించి రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర- కొత్తపల్లి : క్రిమిసంహారక మందు తాగి రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని నందికుంటలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. నందికుంటకు చెందిన పింజరి అబ్దుల్ రజాక్ (38) అనే రైతు నిన్న రాత్రి పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి అక్కడే క్రిమిసంహారకతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతి చెందిన రైతు ప్రతిఏటాలానే అతనికున్న 3 ఎకరాల సొంత పొలంతో పాటు 5 ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేశారు. పంటల సాగుకు రూ. 6 లక్షలు అప్పుచేశాడు. రెండేళ్ల నుంచి వేసిన పంటలు సరిగ్గా రాక పంటల కోసం తెచ్చిన అప్పు ఎలా తీర్చాలో తెలియక మనస్తాపానికి గురికావడం జరిగింది. గురువారం రాత్రి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడడం జరిగింది. పొలానికి నీళ్లు పెట్టడానికి వెళ్లిన రైతు తెల్లరినా ఇంకా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూస్తే అక్కడ విగత జీవిగా పది వున్నాడు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, భార్య మౌలాభి ఫిర్యాదు మేరకు ఎస్సై హుస్సేన్‌భాష కేసు నమోదు చేసి, మృతున్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

దోబీ ఘాట్ నిర్మాణ పనులు

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల: మండలంలోని చింతలాయపల్లి గ్రామ సమీపంలో పది లక్షల రూపాయలతో దోబిఘాట్ నిర్మాణ పనులు చేపట్టినట్లు వైసిపి మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డి తెలిపారు. శుక్రవారం ధోబిఘాట్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. దోబీ ఘాట్ లేకపోవడం వల్ల గ్రామంలోని రజకులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామ సమీపంలో నీటి వసతి ఉన్న నాపరాతి గనులు,వంకలు,కుంటలలో బట్టలు ఉతుకుతూ ప్రమాదాలకు గురవే వారన్నారు. రజకులు దోబి ఘాట్ ఏర్పాటు చేయాలని తన దృష్టికి తీసుకురావడంతో తాను బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిల దృష్టికి తీసుకువెళ్లానని తెలిపారు. వారు స్పందించి ధోబిఘాట్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు నిధులు కేటాయించారని పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

లబ్ధిదారులకు టిడ్కో గృహాల పంపిణీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణంలోని పదో వార్డులో టిడ్కో గృహాలకు సంబంధించి 110 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలు గంగుల అవంతికారెడ్డి, గంగుల సారికలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పేదల సొంతింటి కల నెరవేర్చడంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగమే పేద లబ్ధిదారులకు గృహాలను పంపిణీ చేశారన్నారు.

డిప్యూటీ తహసీల్దార్, వీఆర్ఓ సస్పెండ్

విశాలాంధ్ర -నంద్యాల: రెవెన్యూ రికార్డుల్లో అక్రమంగా భూములను నమోదు చేసిన డిప్యూటీ తహసీల్దార్ వై.శ్రీనివాసులును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మకూరులోని చెన్నకేశవస్వామి ఆలయానికి సంబంధించిన సర్వే నెం.929లో 10.04 ఎకరాల విస్తీర్ణ దేవాదాయ భూములు రెవెన్యూ రికార్డులో తారుమారు చేసిన డిప్యూటీ తాసిల్దార్ వై శ్రీనివాసులు సస్పెండ్ చేసామన్నారు. 80 బన్నూర్ విఆర్వో వెంకటరమణను కూడా సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు వీరిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీశైలంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - శ్రీశైలం : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీశైలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, జేడీ లక్ష్మీనారాయణలు హాజరయ్యారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రభుత్వం తరఫున అందిస్తున్న పరీక్షలు, మందుల పంపిణీ, స్టాళ్లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా పరిశీలించారు. ప్రతి పేదవానికి జగనన్న ఆరోగ్య సురక్ష ఓవరం లాగా పనిచేస్తుందని తెలిపారు. వైసీపీ పాలనలో వైద్యసేవలు ఏపీలో అగ్రగామిగా ఉందని, వైద్య సేవలు సామాన్యుడికి సైతం ఇంటి వద్దకే వైద్యం తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే శిల్పా తెలిపారు.అనంతరం శిబిరంలో ఇరువురు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.

రైతులకు అండగా ఉంటాం -ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నియోజకవర్గ రైతులకు అన్ని విధాలా అండగా ఉండేది తామేనని, ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం మానుకోవాలని ఎమ్మెల్యే గంగుల నాని అన్నారు. దొర్నిపాడు కేసీ కెనాల్ పరివాక ప్రాంతాల్లో పర్యటించి రైతులతో మాట్లాడారు. ఈఏడాది వర్షాభావ పరిస్తితుల వల్ల నీటి ఎద్దడి ఉందని..అయినా సరే నియోజకవర్గ రైతుల క్షేమం కోసం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి చివరి ఆయకట్టు వరకూ సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఎంపీపీలు రాఘవేంద్రరెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల తాలూకా అర్బన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ పరిసరాలు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అడ్డుకట్ట వేసేందుకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. అసాంఘిక కార్యక్రమాలు పూర్తిగా నివారించడంలో సిబ్బంది నైపుణ్యాలు, అనుభవాన్ని పరిశీలించారు. రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ ప్రతీ కదలిక పరిశీలించాలన్నారు. స్టేషన్ పరిధిలో ప్రశాంతతకు భంగం కలిగించే ఎటువంటి చర్యలనూ ఉపేక్షించరాదని సూచించారు. పెండింగ్‌లోని కేసులపై ఆరాతీశారు.

యువకుల రక్తదానం

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కొలిమిగుండ్ల మండల యువకులు ఆళ్లగడ్డలో నిర్వహించిన మెగారక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. శుక్రవారం ఆళ్లగడ్డ డీఎస్పీ వెంకటరామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి కొలిమిగుండ్ల ఎస్సై రమేష్ రెడ్డి పాటు పలువురు కానిస్టేబుళ్లు,25 మంది యువకులు తరలివెళ్లి రక్తదానం చేశారు.రక్తం అవసరమై..ఆపదలోని వారికీ రక్తదానం చేస్తే ప్రాణదానంతో సమానమన్నారు. అపోహలు వీడి ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని వారు పిలుపు నిచ్చారు. రక్తదానం చేసిన వారిని పలువురు అభినందిస్తున్నారు.

అంతర్జాతీయ పోటీలకు విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: మండలంలోని కొండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థిని తేజస్విని అంతర్జాతీయ క్రీడాపోటీకి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గుంటూరు జిల్లా తెనాలిలో ఈనెల 15, 16 తేదీల్లో జాతీయస్థాయిలో జరిగిన జంప్ రోప్ పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచిందన్నారు. డిసెంబర్ 10, 11 తేదీల్లో అంతర్జాతీయస్థాయిలో థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని హెచ్ఎం, ప్రధానోపాధ్యాయ బృందం అభినందించారు.

ఘనంగా దస్తగిరి స్వామి గ్యార్మీ వేడుకలు

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి పట్టణంలోని లోని కోటగడ్డ వీధిలో వెలసిన దస్తగిరి స్వామి దర్గా వద్ద శుక్రవారం గ్యార్మీ కార్యక్రమాలు నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గురువారం రాత్రి స్వామికి జెండాలను ఊరేగించి, గంధం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ఫతేహాల్లో వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి, జెసిఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ షేక్. బాబులాల్, నాయకులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

సాగునీటి సమస్య పరిష్కరించాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : తాలూకాలోని దొర్నిపాడులో ప్రజా సమస్యలు తెలుపుకు నేందుకు స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమున్ హాజరయ్యారు. కేసీ కెనాల్ రైతులు సాగునీటి సమస్యను పరిష్కరించాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ దొర్నిపాడులో కలెక్టర్‌ని కలిశారు. కేసీ కెనాల్‌లో నీరు లేక రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని కేసీకి నీటి విడుదల చేయాలని మాజీ మంత్రి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అఖిలప్రియ విలేకరులతో మాట్లాడుతూ స్పందనలో ఎమ్మెల్యే ఎలా కూర్చుంటారని, ఎమ్మెల్యేపై వారి అనుచరులపై కలెక్టర్‌కు ఏదైనా ఫిర్యాదు చేయాలంటే ఎలా చేస్తారనీ ప్రశ్నించారు. కలెక్టరు మరియు సంబంధిత అధికారులు మాత్రమే కూర్చవలసిన స్పందన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎలా కూర్చుంటారన్నారు. రైతుకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఏడాదిక్రితం ఆళ్లగడ్డకు వచ్చి ఆళ్లగడ్డకు రూ.100 కోట్లు ఇస్తామని చెప్పారు. ఇంత వరకు కోటి కూడా తీసుకొని రాలేదన్నారు. జగన్మోహన్‌రెడ్డి వస్తే వర్షాలు వస్తాయి. రైతురాజు అవుతారన్నారు. రైతులు సాగునీటి కష్టం వస్తే ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. కేసీ కెనాల్‌కు నీటిని విడుదల చేయకపోతే రైతులతో పోరాటం చేస్తామన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 28, అక్టోబర్ 2023

మధ్యంతర వృత్తి(ఐఆర్) ప్రకటించండి

విశాలాంధ్ర- ఆదోని రూరల్ : దీపావళి కానుకగా 50% మధ్యంతర వృత్తి అయ్యర్ ప్రకటించాలని ఎస్టీయు సీనియర్ ఉపాధ్యాయులు రమేష్ నాయుడు,వీరచంద్ర యాదవ్,లౌక్య నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో ఉన్న ఉపాధ్యాయులతో ఎస్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిటీని ఏర్పాటు చేసి దాదాపు నాలుగు నెలలు గడిచిన నేటిదాకా ఎలాంటి సమాచారం,సమావేశాలు లేవని కమిటీ రిపోర్ట్ ఆలస్యం అవుతుంది అందుకుగాను వెంటనే దీపావళి కానుకగా మధ్యంతర వృత్తి ఇవ్వాలని డిమాండ్ చేశారు.సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేపట్టిన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్,జిపిఎస్ విధానాలు కాకుండా పాత పెన్షన్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ప్రసాద్, గురురాజా,వీరేష్,నాగేంద్ర గౌడ్, రాముడు,శ్రీరాములు, గంగానాయక్,జయరాం వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనావృష్టితో నష్టపోయిన రైతన్నను ఆదుకోవాలి

విశాలాంధ్ర-కర్నూలు : రాష్ట్రవ్యాప్తంగా అనావృష్టి వలన నష్టపోయిన రైతంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ రవి మోహన్ అన్నారు. శుక్రవారం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని క్రిష్ణగిరి సచివాలయంలో అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనావృష్టి వల్ల తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని రాయలసీమ జిల్లాలలో ఎప్పుడు లేని విధంగా తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని డౌన్ టు ఎర్త్ సంస్థ విశ్లేషణ ప్రకారం 125 సంవత్సరాల క్రితం వచ్చిన కరువు ఈ ఏడాది అత్యల్పంగా వర్షపాతం నమోదయిందని నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంత తీవ్రమైన కరువు పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రభుత్వ అధికారులు కరువు పరిస్థితులను అంచనా వేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేశారని ఆయన అన్నారు. వ్యవసాయ కూలీలు ఇప్పటికే గ్రామాలు వదిలి కడుపు చేత పట్టుకొని గుంటూరు, బెంగళూరు ,ముంబై తదితర ప్రాంతాలకు వలస వెళు న్నారన్నారు. అధికారులు వ్యవసాయ కూలీలకు నెలకు పదివేల రూపాయలు కరువు పెన్షన్ తో పాటు 35 కేజీల బియ్యము ఇతర నిత్యావసర వస్తువులు ఉచితంగా ఇవ్వాలని పేద విద్యార్థులకు ఫీజులు రద్దుచేసి ప్రత్యేక కరువు స్కాలర్షిప్లు మంజూరు చేయాలన్నారు. రైతులు వేసిన పంటలు కనుగుణంగా పంట నష్టం ఇవ్వాలని ఆయన అన్నారు. బ్యాంకు రుణాలు రద్దుచేసి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని కరువు పరిస్థితుల దృష్ట్యా పశువులకు మేత ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు . వలసలు నివారించేందుకు తక్షణమే ఉపాధి పనులు చేపట్టాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బి కే యం యు నాయకులు భాష, బోయ మౌలాలి , రంగన్న తదితరులు ఉన్నారు. ఈనెల 29న ఆర్ఎస్ పెండకల్లు లో జరిగే రైతు సంఘం సమావేశమునికి పత్తికొండ నియోజకవర్గం రైతులు పాల్గొని జయప్రదం చేయాలని సర్పంచ్ రవి మోహన్ తెలిపారు. ఈ సమావేశంలో కరువు పరిస్థితులపై ప్రణాళికలు సిద్ధం చేసి ఉద్యమాలు చేపడతామని ఆయన తెలిపారు.

మిరప పంట ధ్వంసం-రూ:రెండు లక్షల ఆస్తి నష్టం

విశాలాంధ్ర-కోసిగి : ఆరుగాలం కష్టపడి రైతులు పంటలు సాగు చేస్తుంటే ఓవైపు వానదేవుడు కరుణించకపోవడంతో చేతికొచ్చిన పంటలు కళ్ళముందు ఎండిపోతున్నాయి. దీనికి తోడు మానవ మృగాల సైతం తమ స్వార్థకక్ష సాధింపుల కోసం మనుషులపై కాకుండా వారు సాగు చేసిన పంటలపై తమ ప్రతాపం చూపిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. అలాంటి సంఘటనే కర్నూలు జిల్లా కోసిగిలో చోటుచేసుకుంది. వివరాల మీరకు కోసిగికి చెందిన హరిజన ఈరన్న, చాముండేశ్వరి దంపతులకు చెందిన రెండు ఎకరాల మిరుప పంట సాగు చేశారు. దాదాపు ఇప్పటికే రెండు లక్షలు పెట్టుబడి పెట్టారు. రెండు మూడు రోజుల్లో మిరపకాయలను తెంపించాలనుకున్నా రు. ఈలోపే గుర్తు తెలియని దుండగులు మిరప పంట చెట్లను కర్రలతో బుడానికి విరిగేలా ధ్వంసం చేసి వెళ్లిపోయారు. రోజు మాదిరిగానే రైతు హరిజన వీరన్న ఉదయం వెళ్లి పంటను చూడగా మిరుప చెట్లు మొత్తం నేలమట్టం అవడాని గుర్తించిన రైతు కన్నీరు మున్నీరైయ్యారు. మిరపకాయలు కోయడానికి సిద్ధమయ్యేలోపు పంటను పూర్తిగా ధ్వంసం చేయడం ఏమిటని బోరున విలపించారు .ఇలాంటి పరిస్థితి వేరే రైతులకు రాకూడదని బాధిత రైతు దంపతులు ఈరన్న, చాముండేశ్వరిలు కోరారు. నష్టపోయిన తమను ప్రభుత్వ ఆదుకోవాలని , పూర్తిస్థాయి విచారణ చేపట్టి ఇలాంటి పనులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

జగనన్న చెప్పుదాం స్పందన వినతులు స్వీకరణ

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : కల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జగనన్న చెప్పుదాం స్పందన కార్యక్రమం జిల్లా కలెక్టర్ సృజన స్వయంగా వినతులను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ సృజన ప్రజల నుంచి వచ్చినటువంటి వినతులను స్వీకరించి సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఉన్నటువంటి అధికారులు అందరూ పాల్గొన్నారు. ఎక్కువగా రోడ్లు కాలువలు సంబంధించిన వినేతులను వచ్చాయని వారు తెలిపారు. రైతుల భూమి ఎక్కువ తక్కువలపైవినతులు స్వీకరించాలని వారు తెలియజేశారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరై వారు మాట్లాడుతూ స్పందన వచ్చిన ఫిర్యాదులు జిల్లా అధికారులు త్వరగా పరిష్కరించి లబ్ధిదారులకు సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. జిల్లా, మండలాధికారులు వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు .

వలసలు నివారణకు ఉపాధి పనులు కల్పించాలి

విశాలాంధ్ర -దేవనకొండ రూరల్ : రాష్ట్రవ్యాప్తంగా అతి వృష్టి కారణంగా ఈఏడాది తీవ్రకరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, వలసలు నివారణకై తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు సి.కృష్ణ, రైతు సంఘం మండల సీనియర్ నాయకులు వై. కండప్పలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా దేవనకొండ సచివాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కరువు నుండి పేదలను, వ్యవసాయ కూలీలు, రైతులను విముక్తి చేసి వలసలు ఆపడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రధానంగా వ్యవసాయ పనులు లేక గ్రామాలకు గ్రామాలే ఖాళీఅవుతున్నాయన్నారు. గ్రామీణప్రాంతాల్లో పేదలు,వ్యవసాయ కూలీలకు, రైతులకు, ఉపాధి చూపి ఆకలి తీర్చి, వలసలను ఆపి, ఆర్థిక చేయూత నందించాల్సిన పాలక ప్రభుత్వాలు కరువు పరిస్థితులను నివారించడానికి మీన మేషాలు లెక్క పెడుతున్నాయన్నారు. ఇంత తీవ్రమైన కరువు పరిస్థితులు ఉన్నప్పటికీ, ప్రభుత్వంగా ని, ప్రభుత్వ అధికా రులు గాని కరువు పరిస్థితులను అంచనా వేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కరువు నుండి వ్యవసాయ కూలీలను,పేదలను, రైతులను ఏవిధంగా ఆదుకోవాలో ఇప్పటివరకు ఎలాంటి ప్రణాళికలు రూపొందించ లేదన్నారు. తక్షణమే కరువు పరిస్థితుల నుండి వ్యవసాయ కూలీలు, పేదలు, రైతులు కుటుంబాలను ఆదుకోవడానికి తక్షణమే కరువు పరిస్థితులను అంచనా వేసి, కరువు మండలాలుగా ప్రకటించాలని.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు రామాంజనేయులు, నాగరాజు, నరసింహులు, నగేష్, రామంజి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు బాగుండాలంటే టీడీపీ గెలవాలి- టి.జి.భరత్

విశాలాంధ్ర బ్యూరో -కర్నూలు : ప్రజలు బాగుండాలంటే 2024 ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ గెలవాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జి టి.జిభరత్ అన్నారు. నగరంలోని మౌర్య ఇన్‌లో జరిగిన కర్నూలు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి.జి భరత్ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతోందని.. క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కష్టపడాలని సూచించారు. పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. తెలుగుదేశం పార్టీ గెలిస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కర్నూల్లో తాను ఎమ్మెల్యే అయితే ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొస్తానని చెప్పారు. ఒక్క పరిశ్రమ వచ్చినా ప్రజల జీవితాలు మారుతాయన్నారు. ఉద్యోగ, ఉపాది అవకాశాలు రావడంతో పాటు ప్రజల ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. ఈవిషయాలన్నీ ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని పార్టీ శ్రేణులకు వివరించారు. అనంతరం సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధినేత చంద్రబాబు జైలులో ఉన్నప్పటికీ ప్రజలకు ధైర్యం చెప్పేందుకు ఆయన కుటుంబ సభ్యులు బయటకు వచ్చారన్నారు. కర్నూలులో టిజి భరత్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు. ప్రజలకు మంచి చేసే నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, నేతలు పోతురాజు రవి కుమార్, అబ్బాస్, జహంగీర్ బాషా, జేమ్స్, నాగయ్య, పరమేశ్వర్‌రెడ్డి, తిమ్మోజీ, పామన్న,తిరుపాల్ బాబు, నాగేంద్ర, నవీన్, కార్పోరేటర్ పరమేశ్, గున్నామార్క్, సంజీవ లక్ష్మి, చిన్నమ్మ, ఏసు, మాజీ కార్పోరేటర్లు, పాల్గొన్నారు.

జర్నలిస్టు పిల్లలకు రాయితీ ఇవ్వాలంటూ ఏపీయూడబ్ల్యూజే వినతి

విశాలాంధ్ర- కర్నూలు లీగల్ : కల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జగనన్న చెప్పుదాం స్పందన కార్యక్రమంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సృజన ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు పి దస్తగిరి, సహాయ కార్యదర్శి వెంకటేష్, కార్యవర్గ సభ్యులు మధు, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ఉంటున్న జర్నలిస్టులకు పిల్లలకు 50 శాతం రాయితీ ఇవ్వాలని వారు కోరారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో రాయితీ ఇచ్చారన్నారు. కర్నూలు జిల్లాలో కూడా జర్నలిస్టుల పిల్లలకు రాయితీ ఇవ్వాలని జగనన్న చెప్పుదాం అనే స్పందన కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు.

ఆర్యవైశ్య మహాసభ కార్యక్రమాలు విస్తృతం చేయాలి

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: దేశంలోనే ఏ సంస్థకు లేని విధంగా 100 సంవత్సరాల చరిత్ర గల ఆర్యవైశ్య మహాసభ కార్యక్రమాలను రాజకీయ పార్టీలకు అతీతంగా విస్తృతం చేయాలని ఆర్యవైశ్య మహాసభ చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ సూచించారు. కర్నూలు నగరంలోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆంధ్ర ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గానికి ఆయన నియామక పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభకు వంద సంవత్సరాల చరిత్ర ఉందని వివరించారు. ఈ మహాసభకు దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య అధ్యక్షుడిగా ఉండి సంస్థ గౌరవాన్ని మరింత పెంచే విధంగా ముందుకు తీసుకు వెళ్లారని చెప్పారు. ఆర్యవైశ్య మహాసభ సేవా దృక్పథంతో తన కార్యక్రమాలు నిర్వహిస్తుందని, ఇందులో భాగంగానే సంస్థకు సంబంధించిన వసతి గృహాల్లో ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారు కూడా అవకాశం కల్పించిందని వివరించారు. అన్ని కులాలతో మమేకమై ఆర్యవైశ్య మహాసభ అందరూ కలిసిపోయే విధంగా పనిచేస్తుందని చెప్పారు. ఇలాంటి సంస్థకు గత నాలుగు సంవత్సరాలుగా ఎన్నికలు జరగలేదని, ఒకవ్యక్తి నామినేటెడ్ గా నామినేటెడ్ ప్రెసిడెంట్ గా ఉంటూ కార్యక్రమాలు చేశారని చెప్పారు.ఈ క్రమంలో ఆర్యవైశ్య మహాసభకు రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని తాను సూచించానని వివరించారు. ఆర్యవైశ్య మహాసభకు సంబంధించి కార్యవర్గాన్ని ఎన్నుకునే ఎన్నికలను మాజీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో నిర్వహించాల్సి ఉంటుందని, ఇదే క్రమంలో రాజ్యాంగ బద్దంగా ఎన్నికలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని చెప్పారు. ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గంలో అన్ని జిల్లాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించామని చెప్పారు. ఆర్యవైశ్య మహాసభ కార్యక్రమాలను రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వహించాలని, ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గంలో అన్ని పార్టీలకు చెందిన వారు ఉన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఆర్యవైశ్య మహాసభకు వచ్చినప్పుడు ఆర్యవైశ్య సామాజిక వర్గ అభివృద్ధి కోసమే పాటుపడాలని అందులో రాజకీయ పార్టీలకు అతీతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు చిన్న రామ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి షణ్ముఖరావు, కోశాధికారి శీను, ఉపాధ్యక్షులు విట్టా రమేష్, చీమకుర్తి బద్రీనాథ్ పాల్గొన్నారు.

సజ్జలగూడెంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

విశాలాంధ్ర-కోసిగి: మండల పరిధిలోని సజ్జలగూడెం గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేయించాలని సీపీఐ గ్రామ కార్యదర్శి మూకప్ప ఆధ్వర్యంలో మండల నాయకులు గోపాల్, ఓంకారస్వామి, రాజేంద్రలు శుక్రవారం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి ట్యాంకర్ దాదాపు 40 సంవత్సరాల క్రితం నిర్మించిందని అయితే ప్రస్తుతం పెచ్చులూడి ప్రమాదకరంగా మారిందన్నారు. కొన్ని సంవత్సరాలుగా ట్యాంకును శుభ్రం చేయకపోవడంతో ట్యాంకులు పురుగులు, పాచి వస్తున్నాయని మండిపడ్డారు. అదేవిధంగా ఎస్సీ కాలనీలో ఉన్న పాఠశాల చుట్టుపక్కల డ్రైనేజీలో చెత్తాచెదారం పేరుకు పోయి దోమలు ప్రబలి రోగాల బారిన పడుతున్నా రన్నారు. పంచాయతీ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేయించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో గ్రామ సీపీఐ నాయకులు వీరేష్, హనుమేష్ , ముకప్ప లు పాల్గొన్నారు.

నవంబర్ 8న విద్యాసంస్థల బందు విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర -వెల్దుర్తి రూరల్ : కడప ఉక్కు కర్మాగారం ఏర్పాటుకై, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకువ్యతిరేకంగా నవంబర్ 8వ తేదిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర పిలుపులో భాగంగా విద్యాసంస్థల బంద్‌ను యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంచేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా డి. సోమన్న పిలుపునిచ్చారు. ఈసందర్భంగా శుక్రవారం వెల్దుర్తి మండలం లో ఏఐఎస్ఎఫ్ మండల ముఖ్య నాయకులసమావేశాన్ని మండల అధ్యక్షులు ఎం.సుమంత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా డి.సోమన్న మాట్లాడుతూ డి.సోమన్న మాట్లాడుతూ అనేక త్యాగాలతో, విద్యార్థి యువ జన నాయకులు 32 మం ది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీనిమోడి ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడం దారుణమన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నవంబర్ 8న తలపెట్టిన విద్యాసంస్థల బందుయువకులు ముందుకు వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి బిజె . సుమంత్, కోశాధికారి బి.సుధీర్, బి.సతీష్, జి.మణికాంత్యాదవ్, మధు, మహేష్, కేశవ్తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ తారలతో జీ తెలుగు కుటుంబం అవార్డ్ 2023

విశాలాంధ్ర- కర్నూలు : 2023 ప్రారంభించిన రోజు నుంచీ ప్రతిభావంతులైన కళాకారులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలు, చిత్రబృందం అచంచలమైన అంకిత భావంతో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టడంలో జీ తెలుగు తిరుగులేని ఎదుగుదల కొనసాగుతోంది. ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబఅవార్డులను ప్రదానం చేయడం ద్వారా అదే ఉత్సాహంతో ముందుకు సాగాలని నటీనటులనుప్రోత్సహిస్తుంది. ప్రతి ఏటా వైభవంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈసంవత్సరం మరింత ఘనంగా జరిగింది.జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2023 వెండితెర,బుల్లితెర తారల తళుకులుతోఅత్యంత వైభవంగా సాగిన కుటుంబంఅవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమ మొదటి భాగం అక్టోబర్ 29సాయంత్రం 6గంటలకు ప్రారంభం కానుంది.

ఉపాధి హామీ నిర్వీర్యానికి కుట్ర

విశాలాంధ్ర -కర్నూలు: గ్రామీణ ప్రాంతాల వ్యవసాయ కార్మికుల కోసం ప్రారంభించిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని బికేఎంయు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.భుపేష్ చెప్పారు. శుక్రవారం ఆలూరు మండలం పెద్దహూద్ గ్రామ సచివాలయం సెక్రెటరీకి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. సందర్భంగా కె.భుపేష్ మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రారంభంలో కూలీలకు టెంట్లు, ఆయాలు, మజ్జిగ, ఫస్ట్‌ఎయిడ్ కిట్లు, గడ్డపారలు, గంపలు, మూడు కిలోమీటర్లు దాటిన వారికి చార్జీలు, మేటీలకు ఒక్కో కూలీపై కమిషను ఇచ్చేవారని తెలిపారు. ఇప్పుడు అవేవీ ఉపాధి కూలీలకు ఇవ్వడం లేదన్నారు. ఉద్యోగులను కూడా తగ్గించడం జరిగిందన్నారు. అప్పటి బడ్జెట్లో కేటాయింపులు కూడా నేడు పూర్తిగా తగ్గించారని చెప్పారు.నాడు మనిషికి రూ.100లు కూలీ ఉన్నప్పుడు లక్షల కోట్లు బడ్జెట్ లో నిధులు కేటాయించేవారని, నేడు 273 మనిషి కూలీ ఉండగా వేలకోట్ల రూపాయలు మాత్రమే బడ్జెట్లో కేటాయింపులు జరుగుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసి వేయాలనే ఆలోచనతో ముందుకు పోతుందని చెప్పారు. రైతాంగాన్ని కూడా నాసనం చేయదానికి కంకణం కట్టుకున్నారని, రైతులకు ఎరువులు, వ్యవసాయ పరికరాలు, పంపులు, తారపాలచాలవాటిపై నాడు సబ్సిడీలు ఇచ్చేవారని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేడు కొత్త చట్టాలు తెచ్చి వారికి సబ్సిడీలు ఎత్తివేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని మొత్తాన్ని పెత్తందారుల చేతిలో పెట్టి కార్పొరేట్ వ్యవసాయం చేయించాలని ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయన్నారు.తమ హక్కుల కోసం బికేఎంయు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే ఉద్యమాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కరువు సహాయక చర్యలు చేపట్టాలని, ప్రతి కూలీకి 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజుకు రూ.600లు ఇవ్వాలని, వలసలు నివారించి, విద్యార్థులకు స్కాలర్షిప్స్, వలసలు వెళ్లిన కూలీల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, విద్యార్థుల అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలని, కర్నూలు కరువు జిల్లాగా ప్రకటించి రైతుల అన్ని రకాల అప్పులను రద్దు చేయాలని, రైతులు నష్టపోయిన పంటల విలువల ప్రకారంగా ఎకరానికి రూ.30 వేల నుంచి 50 వేల వరకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. మిరప ఉల్లికి ఎకరానికి రూ.లక్ష ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాలూకా నాయకులు హెూతురప్ప, చంద్రకాంత్ రెడ్డి, నాయకులు రంగన్న, నాగరాజు, పెద్దూరు గ్రామ రైతులు, రైతు కూలీలు పాల్గొన్నారు.

విజయవంతంగా ఒయాసిస్ ఫెర్టిలిటీలో ఓ జంటకు గర్భం

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : అధునాతన చికిత్సతో విజయవంతంగా కర్నూలులో ఒయాసిస్ ఫెర్టిలిటీలో కెపా (సీపీపీ) ఐవీఎం ద్వారా ఓజంట గర్భం దాల్చడం చాలా ఆనందంగా ఉందని ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లినికల్ హెడ్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం స్థానిక గాయత్రి ఎస్టేట్ లోని ఒయాసిస్ ఫెర్టిలిటీలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచంలోనే అతితక్కువ కేంద్రాల్లో అత్యాధునిక ఐవీఎం చికిత్స అందుబాటులోఉందన్నారు. సాధారణ ఐవీఎఫ్ చికిత్స సమయంలో 10 నుంచి 12 రోజుల వరకు ఇంజెక్షన్లు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. గుడ్లు రెండు సెంటీమీటర్ల పరిమాణంలోకి వచ్చిన తరువాత గుడ్డులోకి స్పెర్మ్‌ను ఇంజెక్ట్ చేస్తామన్నారు. కానీ కెపా ఐవీఎంలో రెండు నుంచి మూడు ఇంజెక్షన్లు ఇస్తే సరిపోతుందన్నారు. దీనిని డ్రగ్ ఫ్రీ ఐవీఎఫ్ అని కూడా పిలుస్తారని పేర్కొన్నారు. ఈకొత్త టెక్నిక్ మాతృత్వాన్ని సాధించడానికి సురక్షితమైనదన్నారు. అత్యంత తక్కువ ఖర్చుతో కూడుకున్నదని,సంతానం కోసం ఎదురు చూసే దంపతులు ఎవరైనా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. కెపా ఐవీఎం అనేది పీసీఓఎస్, రెసిస్టెంట్ ఓవరీ సిండ్రోమ్, ఓసైట్ మెచ్యూరేషన్ సమస్యలు, థ్రోంబోఫిలియా, క్యాన్సర్ ఉన్న స్త్రీలతో సహా కొంతమందికి ఇది ఒక ఆశా కిరణమన్నారు. వంధ్యత్వానికి ఐవీఎఫ్ మాత్రమే చికిత్స కాదని, అనేక ఇతర చికిత్సలు కూడా ఉన్నాయన్నారు.సంతానం ఆశను వదులుకున్న ఒక జంట కర్నూలులోని ఒయాసిస్ ఫెర్టిలిటీని సంప్రదించారని చెప్పారు.ఇప్పటికే ఆ మహిళ అనేక ఏళ్లుగా శారీరక, మానసిక వేదనను అనుభవించినందున కెపా ఐవీఎం అందించాలని నిర్ణయించామన్నారు. ఐయూఐ, ఐవీఎఫ్ వద్ద అనేక ప్రయత్నాలు విఫలం అయినందున అధునాతన చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో కొన్ని ఇంజెక్షన్లు మాత్రమే ఉపయోగించనున్నామని తెలిపారు. ఇది ఓహెచ్ఎస్ఎస్ (ఓవేరియన్ హైపర్‌స్టిమ్యులేషన్ సిండ్రోమ్)ఎటువంటి దుష్ప్రభావాలు లేనిదన్నారు.కెపా ఐవీఎంలో సంప్రదాయ ఐవీఎఫ్ కి విరుద్ధంగా కేవలం రెండు లేదా మూడు ఇంజెక్షన్లతో మహిళల నుంచి అపరిపక్వ గుడ్లు తిరిగి పొందవచ్చన్నారు. ఇందులో పరిపక్వ గుడ్లను తిరిగి పొందడానికి అనేక ఇంజెక్షన్లు ఉపయోగించబడ తాయన్నారు.ఇవి స్పెర్మ్‌తో కలిసిపోతాయన్నారు. ఫలితంగా పిండం ఏర్పడుతుందన్నారు.ఈ చికిత్స రోగికి అనుకూలం, సురక్షితమైనదని తెలిపారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ కో ఫౌండర్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా జీరావు, ఒయాసిస్ ఫెర్టిలిటీకి సైంటిఫిక్ హెడ్, క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ చైతన్య మార్గదర్శకత్వంలో ఇది సాధ్యమైనదన్నారు.

మధుమేహ రోగులకు డాక్టర్ రెడ్డీస్ ఈ-కామర్స్ వెబ్‌సైట్

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ డైరెక్ట్-టు-కన్జూమర్ (డీ2సీ) ఈ-కామర్స్ వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. మధుమేహ రోగుల కోసం అనుబంధ కంపెనీ స్వాస్‌వెల్‌నెస్ లిమిటెడ్ 'www.celevidawellness.com'పేరుతో డీ2సీ వెబ్‌సైట్‌ను ప్రారంభించిందని ఆ కంపెనీ మార్కెట్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి ఎం.వి. రమణ శుక్రవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.టైప్ 2 మధుమేహ రోగులకు వన్-స్టాప్ సొల్యూషన్‌గా ఇది పని చేస్తుందన్నారు.ఈ వెబ్‌సైట్‌లో మధుమేహ రోగులకు అవసరమైన సెలివిడా శ్రేణి ఉత్పత్తులతో పాటు థర్డ్‌పార్టీకి చెందిన బ్రాండ్‌లు కూడా లభిస్తా యన్నారు.అన్ని విధాల పరీక్షించిన తర్వాతే ఈ వెబ్‌సైట్‌లో ఉత్పత్తులను విక్రయించడానికి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. వెబ్‌సైట్‌లో బుక్ చేసుకున్న వారికి ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 18 వేల పిన్‌కోడ్ ప్రాంతాల్లో ఉత్పత్తులను డెలివరీ చేయనున్నట్లు చెప్పారు. వెబ్‌సైట్ ద్వారా టైప్ 2, ప్రీ డయాబిటిక్ రోగులకు భోజనం, పర్సనలైజ్డ్ డైటరీ, హెల్త్ ఇన్ఫర్మేషన్ మొదలైన సేవలను కూడా అందిస్తామన్నారు.

పంటల నమోదు సరి చూసుకోండి

విశాలాంధ్ర-సి.బెళగల్ : మండల పరిధిలోని కొత్తకోట, ఈర్లదిన్నె, ముదుమాల గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల దగ్గర 2023కు సంబంధించిన ఈ-క్రాప్ పంట నమోదు చేసుకున్న రైతుల జాబితా ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల దగ్గర ప్రదర్శించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆజాబితాను చూసుకొని అక్కడ రైతులకు సంబంధించిన సమస్యలు,అభ్యంతరాలుంటే రైతు భరోసా కేంద్రాల్లోని వ్యవసాయ అధికారులను సంప్రదించి మీ సమస్యలను పరిష్కరించుకోవాలని రైతులకు సూచించారు.

వైఎస్ఆర్ బీమా నగదు పంపిణీ

విశాలాంధ్ర- పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన గుమ్మల యల్లప్ప వూరఫ్ అబ్రహాం ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కర్నూలులో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుటుంబానికి వైఎస్ఆర్ బీమా మొదటి విడత కింద రూ. 10 వేలు నగదును వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు ముక్కరన్న, అర్లప్ప శుక్రవారం అందజేశారు. మిగిలిన మొత్తం నామినీ బ్యాంకు ఖాతాకు జమ అవుతాయని తెలిపారు. వైఎస్ఆర్ బీమా పేదలకు వరంలాంటిదని, అధైర్య పడొద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

జగనన్న ప్రభుత్వంలోనే వాల్మీకులకు పెద్దపీట

విశాలాంధ్ర -కర్నూలు సిటీ: వాల్మీకులకు గతంలో ఎన్నడూ లేని విధంగా వారి అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ పెద్దపీట వేశారని వైయస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు, నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.వాల్మీకి జయంతి పురస్కరించుకుని జిల్లా ప్రజలకు బి.వై. రామయ్య శుభాకాంక్షలు తెలిపారు.

భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు



విశాలాంధ్ర-హెూలగుంద: నేరకిణి దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి బన్నీ ఉత్సవం సందర్భంగా శుక్రవారం సింహాసన గుడి ముందు గొరవయ్యల ఆటలు భక్తులకు ఎంతో ఆకట్టుకున్నాయి. గొరవయ్య లు నల్లటి కంబడి దుస్తులు ధరించి.. నల్లటి టోపీని నెత్తిపై ధరించి చేతిలో దమరుకాన్ని వాయిస్తూ.. పిల్లనగ్రోవి ఊదుతూ ఎంతో లయ బద్ధంగా సాగాయి. చలకాలలతో కాలికి కొట్టుకుంటూ భారీ శబ్దం చేస్తూ భక్తి పరవశంతో ఎగిరారుభక్తులు గొరవయ్యల చిప్పలోపాలు, అరటి పండ్ల పాయసాన్ని వేసి మొక్కుబడి తీర్చుకున్నారు. భక్తులకు గొరవయ్యలకు పసుపు బండరాన్ని చెల్లి నమస్కరించారు. దేవరగట్టు మాలమల్లేశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారికి దూర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు బొల్లూరు గొరవయ్య రెండు ఏళ్లకే ఇనుప గొలుసు తెంచడంతో భక్తులు కేరింతలు కొట్టారు.